క్లుప్తంగా

నూతన కమిటీల ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

భువనగిరి : టెంట్ హౌస్ యూనియన్ మండల కమిటీ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కూనూరు గ్రామానికి చెందిన పాశం నవీన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిలుగా హన్మాపురం గ్రామానికి చెందిన పరమేష్, ప్రధాన కార్యదర్శిగా అనంతారం గ్రామానికి చెందిన వేణులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ..

తుర్కపల్లి : మండలంలోని మాదాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జెరిపోతుల యాదగిరి అధ్యక్షతన ఆ సంఘం గ్రామ శాఖ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధికార ప్రతినిధి భూషి మహేష్ మాదిగ పాల్గొని మాట్లాడారు. అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీలను పూర్తి చేసుకుని మండల కమిటీని వేయనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మోత్కుపల్లి బాలరాజు మాదిగ, గౌరవ అధ్యక్షుడిగా మోత్కుపల్లి భిక్షపతి మాదిగ, ఉపాధ్యక్షుడిగా పెద్ద మహేష్ మాదిగ, జాలిగం వెంకటేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మైలారం వెంకటేష్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా పంది ప్రభాకర్ మాదిగ, సంయుక్త కార్యదర్శిగా ఆంజనేయులు మాదిగ, కోశాధికారిగా ఎర్రోళ్ల ఉపేందర్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా జాలిగం పెద్ద రమేష్, జాలగం సందీప్ స్వందిశంకర్, అభిషేకర్, కొమ్ము శ్రవణ్, మేకల జహంగీర్, ప్రభాకర్, మల్లేష్, భాస్కర్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు జాలిగం జహంగీర్ ,పంది మల్లేష్, మోత్కుపల్లి భిక్షపతి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి

మోత్కూరు : వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కళాశాలలో గిరిజన వైద్య విద్యార్థిని ప్రీతిని మానసికంగా హింసించిన వారిని కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ తుంగతుర్తి నియోజకవర్గ జనరల్ సెక్రెటరి కురుమేటి యాదయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూరు మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కమిటీ అడ్వైజర్ అవిశెట్టి అవిలుమల్లు , కమిటీ మండల ఉపాధ్యక్షులు చిలుక రాములు, ప్రతినిధులు మేడబోయిన యాదగిరి, జిట్ట మంజుల, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు రూ.10వేలు అందజేత

బీబీనగర్: మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో విజయం సాధించిన కొండమడుగు గ్రామానికి చెందిన క్రీడాకారులను అభినందిస్తూ ఆదివారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి రూ.10వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బాబు, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పర్యటన

చౌటుప్పల్ : మండలంలోని ఎనగండితండా, అల్లాపురం, పీపల్‌పహాడ్, దేవలమ్మనాగారం , కొయ్యలగూడెం, ఎల్లంబావి గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పర్యటించనున్నారని బీఆర్ఎస్ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

నేడు గౌస్‌కొండలో కంటి వెలుగు శిబిరం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో సోమవారం ఉదయం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు మండల వైద్యాధికారి యాదగిరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చేనేత కార్మికులకు న్యాయం చేయాలి

చండూరు(గట్టుప్పల) : చేనేత కార్మికులకు న్యాయం చేయాలని ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఆనంద ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గట్టుప్పల మండల కేంద్రంలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించాలన్నారు. మార్చి 5 తేదీన హైదరాబాద్ పరిధిలోని ఆటోనగర్ కర్నాటి గార్డెన్‌లో చేనేత కార్మికులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై, చేనేత సంక్షేమ పథకాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నామని గోపాల్, ఇడెం కైలాసం, రాపోలు జగన్, శాంతికుమార్, గడ్డం వెంకటేశ్వర్లు, వడ్డెపల్లి పరమేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సరికొత్తగా సర్కారు బడులు

- 'మన ఊరు- మన బడి'తో సమకూరిన మౌలిక వసతులు
- సర్వాంగ సుందరంగా ముస్తాబైన మైలారం కింది తండా, ఫక్కీర్ గూడ ప్రాథమిక పాఠశాలలు
- నేడు ప్రారంభించనున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి



ఫక్కీరుగూడ పాఠశాల



మైలారం కింది తండా పాఠశాల

బొమ్మలరామారం : సర్కారు బడులను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే ×మన ఊరు -మనబడి•కి శ్రీకారం చుట్టింది. దీంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోతున్నాయి. మండలంలోని ఫక్కీరు గూడ, మైలారం కింది తండాలో గల ప్రాథమిక పాఠశాలలు మన ఊరు- మన బడి కార్యక్రమానికి ఎంపికయ్యాయి. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పనులన్నీ పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యాయి. నేడు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి పాఠశాలలను ప్రారంభించనున్నారు.

సమకూరిన వసతులు ఇవే..

మైలారం కింది తండా, ఫక్కీర్ గూడ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల భవనాలు, తరగతి గదులను పూర్తిగా ఆధునీకరించడంతో కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దారు. ఎలక్ట్రిషన్ వర్క్, గ్రీన్ చాక్ బోర్డుల ఏర్పాటు చేశారు. స్టాఫ్ అండ్ స్టూడెంట్స్ ఫర్నిచర్స్ , కిటికీలు, డోర్లు, స్లాబ్ , కిచెన్ గది రిపేర్, బాత్ రూమ్‌ల మరమ్మతులు, పార్కింగ్ టైల్స్, స్కూల్ కలర్ పేయింటింగ్, వరండా ఫ్లోరింగ్, స్కూల్ నేమ్ బోర్డులు, నీటి సంపు, మోటార్ పంప్ సెట్, సింథటిక్ వాటర్ ట్యాంక్‌లు, వాష్ బేషన్లు, పాఠశాల భవనాలకు రంగులు వేయించి సుందరంగా తీర్చిదిద్దారు. పాఠశాలలో సకల సౌకర్యాలు ఏ ర్పాటు చేయడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులు తప్పనున్నాయి



సరైన వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు సమకూరడంతో విద్యార్థుల ఇబ్బందులు తప్పనున్నాయి. పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడం సంతోషంగా ఉంది.
– రమావత్ బాలాజీ, ఎస్ఎంసీ చైర్మన్, మైలారం తండా

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను రూపొందించడం చాలా సంతోషం. పాఠశాలలో విద్యార్థులకు వేర్వేరుగా మోడ్రన్ మరుగుదొడ్లు, ఫ్యాన్‌లు, ఫర్నిచర్‌లు అందుబాటులోకి వచ్చాయి.రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది.
– మల్లెబోయిన కొండల్, ఎస్ఎంసీ చైర్మన్, ఫక్కీర్‌గూడ

చదువుపై ఆసక్తి పెరుగుతుంది



మండలంలోని ఫక్కీరుగూడ, మైలారం తండాలలోని ప్రాథమిక పాఠశాలల్లో మన ఊరు -మనబడి కార్యక్రమం మన ఊరు -మన బడి కింద అన్ని వసతులను సమకూర్చారు. పాఠశాలల్లో మౌలిక వసతులు ఉంటే విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరుగుతుంది. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడానికి దోహదం చేస్తుంది. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకే పిల్లలను పంపాలి.
-కృష్ణ, ఎంఈఓ,

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

వలిగొండ :అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని వేములకొండకు చెందిన పలువురు నాయకులు మాజీ మత్యగిరి గుట్ట లక్ష్మీనర్సింహ స్వామి ఆలయకమిటీ మాజీ చైర్మన్ కేసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి,కాడిగాళ్ల రామ నర్సింహ,అంబటి యాదగిరి, నర్సింహ, రఘు,అంబటి పెద్ద లింగయ్య, భాగ్యలక్ష్మి, అంబటి యాదమ్మ, దివిటీ సత్తమ్మ, గంగాదర్ రాము,పులిపలుపుల అంజయ్య, అంబటి మోహన్, లింగయ్య, మల్లేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనుల పరిశీలన



అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి : పట్టణంలోని సమ్మద్ చౌరస్తా నుంచి జంఖానగూడెం చౌరస్తా వరకు చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను అదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట టీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు హరికిషన్‌గౌడ్, సుభాష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రమంగా చేపలు పట్టిన వారిపై చర్య తీసుకోవాలి

బొమ్మలరామారం : మండలంలోని మర్యాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పరిధిలో గల మేడిపల్లి చెరువులో ఆదివారం అక్రమంగా చేపలు పట్టిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ సంఘం అధ్యక్షుడు ప్యారారం రాములు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మేడిపల్లి చెరువులో చేపలు పట్టడానికి మర్యాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి ప్రభుత్వ అనుమతి ఉందన్నారు. మేడిపల్లి చెరువులో అక్రమంగా చేపల వేట సాగుతుందనే సమాచారంతో సంఘటన స్థలానికి వెళ్లగా తమపై అసభ్యపదజాలంతో పలువురు దాడికి యత్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో పెంటయ్య, పాండరి, పాండు, వెంకటేష్, పరమేష్, రాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత, శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీవారి తిరు కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అలంకరించి మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ముత్యాల తలంబ్రాలు పోసి, బంగారు మంగళసూత్రాన్ని సమర్పించి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. ఉదయం హోమం, బలిహరణం, పూర్ణాహుతి, సాయంత్రం స్వామివారి రథోత్సవం నిర్వహించారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు

శ్రీవారి కల్యాణ మహోత్సవంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో పాటు ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, సర్పంచ్ కోట అంజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, ఆత్మ కన్వీనర్ కందాడి సుధాకర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవాలయ నిర్మాణ ధర్మకర్తలు, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి దంపతులు శాలువా కప్పి, మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. అలాగే భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కోట అభిలాష్‌రెడ్డి, శ్రీజరెడ్డి ఉపసర్పంచ్ పాక నర్సింహ, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్‌రెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, కోట సత్తిరెడ్డి, ఉత్సవకమిటీ గౌరవ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, అధ్యక్షుడు నూకల లింగస్వామి, భోగ చంద్రశేఖర్, అర్చకుడు వంశీకృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలి



క్రీడా ప్రాంగణం ప్రారంభిస్తున్న సర్పంచ్

యాదగిరిగుట్ట రూరల్: క్రీడా ప్రాంగణాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్ అన్నారు. మండలంలోని రామాజీపేట గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను బయటకు తీయడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం క్రీడాకారులకు సొంత నిధులతో క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వీరవెల్లి శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు తొల్పునూరి సురేష్, మారపాక శంకర్, మొగిలిపాక లక్ష్మీశంకర్, మొగిలిపాక కనకరాజు, పంచాయతీ సెక్రటరీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

భువనగిరిటౌన్ : పట్టణంలోని అర్బన్‌కాలనీలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద పద్మశాలీ కార్మికులతో పాటు, స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బింగి భిక్షపతి మాట్లాడుతూ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్టిపోలు శ్రీధర్, నాయకులు బాల్‌లింగం, బడుగు నర్సింహ, బింగి రాములు, శంకర్, ఉమేష్, శ్రీరాములు, డాక్టర్లు జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గూడూరు నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు



బీబీనగర్ : జన్మదిన వేడుకల్లో గూడూరు నారాయణ రెడ్డి

బీబీనగర్ : మండలంలోని గూడూరు వద్ద గల జయ గార్డెన్‌లో బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరోనా కాలంలో ఏఎన్ఎం, ఆశకార్యకర్తలు అందించిన సేవలను గుర్తింపుగా వారికి ప్రశంస పత్రాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో నిరుపేద విద్యార్థుల చదువులకు, కులవృత్తిదారులకు పనిముట్లు అందిస్తున్నామన్నారు. 800మంది ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. అధికార పార్టీలో ఉన్న ఇక్కడి ఎమ్మెల్యే ప్రజలకు సేవ చేయడంలో విఫలమయ్యారన్నారు. వ్యాపారంపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధిపై లేదన్నారు. వివిధ మండలాల నాయకులు, రోటరి క్లబ్ సభ్యులు, అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు, పలువురు నాయకులు ఆయనను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



వలిగొండ : కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు

వలిగొండ : మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాటూరి శివ కుమార్, గుండా సందీప్ కుమార్, ఎర్రబోలు జంగయ్య, మైసోళ్ల రమేష్, మైసోళ్ల మత్స్యగిరి, సోమ శ్రవణ్ మహేష్, పవన్, మహేద్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆలేరురూరల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984–85 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం గురువులను షీల్డు అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాయితి అంజిరెడ్డి, నమిల నర్సింహులు, బెదర బోయిన శంకర్, మధు, మిట్టపల్లి జలెందర్, నంద మహేందర్, సోమన్న, నాగులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి ఉన్నత పాఠశాలకు చెందిన 1997–98 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తవుటం భిక్షపతి, అచ్యుత రెడ్డి, ప్రభాకరశర్మ, జెల్ల శ్రీరాములు, నారాయణ, ఆరీఫ్, నర్మద తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మల్లిఖార్జున హైస్కూల్ 2002–03 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పద్మారెడ్డి, జంగయ్య, లక్ష్మీనారాయణ, బ్రహ్మచారి, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని పంతంగి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2002–03 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.



రామన్నపేట : వెల్లంకిలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



చౌటుప్పల్ : ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు



మాట్లాడుతున్న జనార్దన్

యాదగిరిగుట్ట రూరల్: కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్ అన్నారు. మండలంలోని మల్లాపురం గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఐఎఫ్‌టీయూ జిల్లా 3వ మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను అన్ని విధాలుగా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి గంటా నాగయ్య, ప్రధాన కార్యదర్శి సారంగపాణి, జిల్లా అధ్యక్షులు సుదర్శన్, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్, బర్మబాబు, మాటూరి లాలయ్య, శ్రీశైలం, నర్సింహులు స్వామి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం



భువనగిరిటౌన్: సంబరాలు జరుపుకుంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులు




వలిగొండ : స్వీట్లు తినిపించుకుంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

భువనగిరిటౌన్ : విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ రాజీలేని పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ ప్యానల్ ఘన విజయం సాధించిన సందర్భంగా ఆదివారం స్థానిక రైతు బజార్ వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాణ సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. విశ్వ విద్యాలయాల్లో మత రాజకీయాలకు స్థానం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఈర్ల రాహుల్, కార్యదర్శి చింతల శివ, జిల్లా సహాయ కార్యదర్శి సందేల రాజేష్, ఈర్ల కార్తీక్, శివ, రోహన్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : హైదరాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి యూనియన్ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ ఘన విజయం సాధించిన సందర్భంగా ఆదివారం ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వేముల నాగరాజు, పోలేపాక విష్ణు, బుగ్గ ఉదయ్, కిరణ్, మనోజ్, ఉపేందర్, రాకేశ్, రోహన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

చౌటుప్పల్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన గంగనబోయిన ఐలయ్య కుటుంబాన్ని ఆదివారం పలువురు పరామర్శించారు. అనంతరం ఐలయ్య మిత్రులు సమకూర్చిన రూ. 72వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు ఎన్నేపల్లి వెంకట్‌రెడ్డి, మన్నె వెంకట్‌రెడ్డి, జిల్లల జగన్‌రెడ్డి, మునగాల కరుణాకర్ రెడ్డి, కొంతం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తంగడల్లి గ్రామానికి చెందిన కేతరాజు యాదయ్య ఇటీవల మృతిచెందాడు. 1994–95 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు యాదయ్య కుమార్తె కావ్య పేరిట పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ చేసిన రూ.లక్ష బాండ్, క్వింటా బియ్యాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేతరాజు గోపాల్, శేఖర్, అంతటి బాలరాజు, జంగం, ముత్యాలు, అంజయ్య, బ్రహ్మయ్య, శ్రీనివాస్, మల్లేష్, గణేష్, అనిల్‌కుమార్‌కుమార్, ముస్కు మురళి, శ్రీను, కృష్ణ, అశోక్, పక్కీరు, వెంకట్‌రెడ్డి, కుమార్, శ్రీకాంత్, వసంత, మంజుల పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి



ప్రచారం నిర్వహిస్తున్న దాసరి పాండు

బొమ్మలరామారం : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న చేపట్టిన చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు దాసరి పాండు కోరారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, బాబు, యాదగిరి, మైసయ్య, ఎల్లమ్మ, జయమ్మ, పెంటమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

మార్చి 1నుంచి గిరిజన సంఘం మహాసభలు

చండూరు : మార్చి 1 నుంచి 3వ తేదీ వరకు మిర్యాలగూడలో జరిగే గిరిజన సంఘం 3వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం గట్టుప్పలలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, బొట్ట శివకుమార్, నగేష్, ఓర్సు సబిత, శ్రీనివాసులు, శేఖర్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడలో శ్రీ నీలకంఠ రామస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మార్చి 3న కల్యాణోత్సవం, 7న రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త సిరిప్రగడ ఆనందరావు తెలిపారు.

కల్యాణోత్సవాలు

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో గల శ్రీ తిరుమలనాథస్వామి కల్యాణోత్సవాలను ఈ నెల 28వ తేదీ నుంచి మార్చి 2వ తేదీ వరకు నిర్వహించనున్నారు. 28న ఫలహార బండ్లు, గణపతి పూజ, ధ్వజ గరుడ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. మార్చి 1వ తేదీన శ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి కల్యాణోత్సవం, అన్నదానం , మార్చి 2న రథోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ రాజుగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.